# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 167 పేజీలు - 08 వెల - 02/- శనివారం 10 మే 2025


# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం






**అక్షర వేదం/హైదరాబాద్,మే9:** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని

వివరాలు 2లో



- ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు
- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాకిస్థాన్ కోలుకోలేని నష్టం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు

# సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు



**అక్షర వేదం/న్యూఢిల్లీ, మే 09:** భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య

వివరాలు 2లో



# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**అక్షర వేదం/ఖమ్మం,మే9:** ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేక పోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి.. అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని

వివరాలు 2లో

# యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- మురళీ నాయక్ కుటుంబానికి బాబు పరామర్శ
- దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- తల్లిదండ్రులకు పవన్ కళ్యాణ్ పరామర్శ





**అక్షర వేదం/అమరావతి,మే 09:** భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే

వివరాలు 2లో






# తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం



# ప్రధాన సమాచార కమిషనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**అక్షర వేదం/హైదరాబాద్,మే9:** రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటలకు రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎస్ఈసీ రాణి కుముదిని, విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## యుద్ధభూమిలో కన్నుమూసిన
# తెలుగువీరుడు

(మొదటి పేజీ తరువాయి)

దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా...



**అక్షర వేదం/హైదరాబాద్,మే9:** పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

**అక్షర వేదం/హైదరాబాద్,మే9:** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూ ల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**అక్షర వేదం/హైదరాబాద్,మే9:** భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు- రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు- సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమానాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నద న్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నా మన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎటు-వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు




- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

**అక్షర వేదం/హైదరాబాద్,మే9:** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందె భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

## బార్డర్ లో ఏడుగురు ఉగ్రవాదులను
# మట్టుబెట్టిన బిఎస్‌ఎఫ్

**అక్షర వేదం/జమ్మూ,మే9:** జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా జిల్లాలో ఏడుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. శుక్రవారం తెల్లవారుజామున సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారీగా ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం భగ్నం చేసింది. జైష్-ఎ-మొహమ్మద్‌తో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఏడుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు అధికారులు వెల్లడించారు. నిన్న రాత్రి 11 గంటల ప్రాంతంలో సాంబా సరిహద్దు సమీపంలో నిఘా గ్రిడ్ ద్వారా అనుమానాస్పద కదలికను బిఎస్‌ఎఫ్ దళాలు గుర్తించి.. చొరబడేందుకు ప్రయత్నించిన ఉగ్రవాదులను అంతమొందించాయి. ఒక రేంజర్స్ పోస్టును కూడా ధ్వంసం చేశాయి.





## విద్యుత్ తీగ తగిలి గేదె మృతి

**అక్షర వేదం/మరిపెడ:** విద్యుఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల తండా శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాకుల తండాకు చెందిన బానోత్ సూక్యా అనే రైతుకు చెందిన గేదె రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మీసేందుకు వదిలేశాడు.రాత్రి సమయంలో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి మేతకు వెళ్లిన గేదె గడ్డి మేస్తున్న క్రమంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని బాధిత రైతు సూక్యా తెలిపారు.విద్యుత్ షాక్ తగిలి పంట పొలంలో గేదె మృతి చెందడం పట్ల బాధిత రైతు బానోత్ సూక్యా దంపతుల రోదనలు మిన్నంటాయి.గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ప్రభుత్వ ఆదుకోవాలని వేడుకున్నారు. పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తోటి రైతులు, తండా నాయకులు, తండావాసులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా సాయి నిహారిక-వినయ్ వివాహ వేడుకలు

**- పాల్గొన్న బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, మే 09 (అక్షర వేదం) :** జడ్చర్ల నియోజకవర్గం కేంద్రంలోని బిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో గంగాపూర్ గ్రామానికి చెందిన కటికేల మల్లికార్జున యాదవ్ కూతురు సాయి నిహారిక–వినయ్ కుమార్ యాదవ్ వివాహ వేడుకల్లో బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధారామోని బక్కన్న యాదవ్, గోవింద్, దశరథ, పలువురు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

**అక్షర వేదం/రాయికల్ మే 09:** ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కశ్మీర్ లో పహాల్గామ్ ఘటన తరువాత ప్రతి భారతీయునిలో ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి యుక్తులకు నిదర్శనమన్నారు. భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలన్నారు.ఇండియా పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని,ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,కుర్మ మల్లారెడ్డి,ఎలిగేటి అనిల్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, నాయకులు మచ్చ నారాయణ,గాజెంగి అశోక్, వాసం దిలీప్,చింతకుంట సాయికుమార్, వాసం ప్రసాద్ ,బొమ్మకంటి నవీన్, సుమన్,భరత్,మహేష్,పవన్,అశోక్, రంజిత్ అర్చకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా కృషి..

**● ఆధునిక విద్యా బోధన: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**● రామగుండం ఐటీఐ కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్**



**అక్షరవేదం/రామగుండం: మే09:** యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధనకు శ్రీకారం చుట్టామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగుండం ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఏటీసీ సెంటర్ ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఐటిఐ కేంద్రాలలో ప్రభుత్వం ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేస్తుందని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఆధునిక విద్యా బోధన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏ.టి.సి కేంద్రంలో ఈ యంత్రాల అమరిక పనులను పరిశీలించారు. నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ఐటిఐ లో అందుతున్న విద్యాబోధన వివరాలను కలెక్టర్ విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ ఈ.సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ ముందుకు మేడిపల్లి గిరిజనులు

**● పేదల భూములు పెద్దల చేతిలో న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటా శ్రీలత బద్రు నాయక్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,మే 09:** శుక్రవారం నాడు న్యూఢిల్లీలోని లోక్ నాయక్ భవన్ లో మేడిపల్లిలోని సర్వేనెంబర్ 62/1 బాపూజీ నగర్ బాధితుల పట్టాల సమస్యపై ఫిర్యాదు ఈ విచారణ సందర్భంగా ఎస్టి కమిషన్ ముందు బాధితులు ఎదుర్కొంటున్న పట్టాల సమస్య గురించి, కబ్జాదారుల దోపిడి గురించి వివరణ ఇవ్వడం జరిగింది దాంతో కమిషన్ స్పందించి మేడిపల్లి లోని 62/1 సర్వేలో గల బాధితులకు న్యాయం చేస్తామని విచారణ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలత భద్రు నాయక్ మాట్లాడుతూ ఎస్టి కమిషన్ ముందు హాజరై బాధితులు మోసపోయిన వైనాన్ని వివరంగా కమిషన్ ముందు క్షుణంగా వివరించామని అన్నారు కమిషన్ న్యాయం చేస్తామని తెలిపారు, మాపై ఒత్తిడి వచ్చిన గాని ధైర్యంతో ప్రజా సమస్యలపై కొట్లాడుతూనే ఉంటామని శ్రీలత బద్రు నాయక్ తెలిపారుఈ సందర్భంగా కమిషన్ ముందు హాజరైన తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, లంబాడి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ అశోక్ నాయక్ మాట్లాడుతూ పట్టాల గురించే కాకుండా అమాయక ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తున్న భూ మాఫియా దారులను కఠినంగా శిక్షించేంతవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# సింగరేణిలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఐఎన్టియుసి

**● సొంతింటి పథకం అమలుకు మంత్రి సానుకూలం ● సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సింగరేణి చైర్మన్ ని కలిసిన ఇంటక్ బృందం**





**అక్షరవేదం, గోదావరిఖని: మే 09:** సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారానికి సీఎండీ బలరాం నాయక్, సొంత ఇంటి పథకం అమలు కోసం రాష్ట్ర హౌసింగ్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ముఖ్య నాయకుల బృందం కలిశారు. సింగరేణిలో ప్రస్తుతం నెలకొన్న పలు కార్మిక సమస్యల పరిష్కారానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ని జనక్ ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య నాయకుల ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా కార్మికుల ప్రయోజనాలపై పలు ముఖ్య అంశాలు పరిశీలనకు తీసుకువచ్చారు. ప్రధానంగా పెర్క్ పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణిలో ఐటి కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాక, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 3,700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర హౌసింగ్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ని కూడా బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకం త్వరితగతిన అమలు చేయాలనే విజ్ఞప్తిని చేయగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలోసెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రాజేందర్, అక్రమ్, వైస్ ప్రెసిడెంట్ కలవెన శ్యామ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు దాస్,ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కచ్చుకాయల సదానందం, రవీందర్ రెడ్డి, పీతాంబరం, రజాక్, మధుకర్ రెడ్డి, పేరం శ్రీనివాస్, దేవి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**● నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**అక్షరవేదం/గోదావరిఖని: మే09:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న నిర్దిష్టమైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామగుండం రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికే రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, సి.ఎస్.ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వీధీ వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి, స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి చేసేందుకు అవసరమైన మరో 30లక్షల రూపాయలను మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా పి.కే రామయ్య కాలనీలో నిర్మించిన రొడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్.కే.ఆర్. డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సి.ఎస్.ఆర్. క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని అన్నారు. రామగుండం పురపాలక కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు, పలు అంశాల పై రివ్యూ చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారు. రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్ లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్.డి.ఓ.సురేష్, ఈ రామన్, తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి..

**● వందరోజుల స్పెషల్ డ్రైవ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం: జె అరుణశ్రీ అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్**



**అక్షరవేదం/గోదావరిఖని: మే 09:** పారిశుద్ధ్య నిర్వహణతో పాటు అన్ని మున్సిపల్ సేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించాలని అదనపు కలెక్టర్, కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులు, రెవెన్యూ , పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలంలో వరదలు , అంటు వ్యాధుల ను నివారించడానికి నాలాల్లో పూడిక తొలగించి సాఫీగా ప్రవహించేలా చేయడం, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, తరలింపు, దోమలు పెరగకుండా నివారించడం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందిని గుర్తించి ప్రతి నెలా నగదు అవార్డు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆదేశించారని వెల్లడించారు. ఆయన ఆదేశాల ప్రకారం ఉత్తమ సేవలందించిన కొందరిని గుర్తించి రెండు వేల నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని అన్నారు. వార్డు అధికారులు డివిజన్ స్థాయిలో ప్రణాళికా రూపొందించుకొని మున్సిపల్ సేవలందిస్తున్న తీరు, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే కంటే ముందే సమస్యను వార్డు అధికారులు గుర్తించి పరిష్కరింపజేసే ప్రయత్నం చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రతా కార్డుల అర్హుల జాబితా వెంటనే సమర్పించాలని అన్నారు. ఎర్లీ బర్డ్ ఆఫర్ ఐదు శాతం రాయితీ తో ఆస్తి పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి వార్డు అధికారులు, సహాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమష్టి కృషి కారణమని అందరినీ అభినందించారు. ఈ సంధర్భంగా ఉత్తమ సేవలందించిన వారికి మేమేంటో బహుకరించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఇ ఇ రామన్, డి ఇ ఇ హన్మంత రావు నాయక్ , ఆర్ ఓ ఆంజనేయులు, ఆర్ ఐ లు శంకర్ రావు, ఖాజా, సానిటరీ ఇన్స్పెక్టర్ లు కిరణ్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఒక గొప్ప న్యాయ వాదినిని బార్ అసోసియేషన్ కోల్పోయింది: అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి



**అక్షర వేదం/కోరుట్ల మే 9:** ఒక మంచి న్యాయవాదిని ఉన్నత వ్యక్తిత్వం ఉన్న ఒక సభ్యున్ని మెట్ పల్లి బార్ అసోసియేషన్ కోల్పోయిందని అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు.న్యాయవాది గోరు మంతుల ప్రభాకర్ గురువారం నాటి ఆకస్మిక మృతికి శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చే సారు. అనంతరం ఆయన ఫోటోకి పూలమాల వేసి, సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,పది సంవత్సరాల న్యాయ వాద వృత్తిలో ప్రభాకర్ మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు అందరితో స్నేహపూర్వకంగా ఉండేవాడని, ఆ యన మరణం తోటి న్యాయవాదు ల్ని శోక సముద్రంలో లో ముంచిం దన్నారు.అనంతరం సీనియర్ న్యా యవాదులు మాట్లాడుతూ, ప్రభా కర్ న్యాయవాదిగా మంచి పేరు తె చ్చుకుంటున్న క్రమంలోనే, అనారో గ్యంతో మా అందరి మధ్య నుండి వెళ్లిపోవడం బాధాకరంగా ఉందని, వారి పవిత్ర ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్యక్తం చేసారు.ఈ సం తాప కార్యక్రమం లో తోగిటి రాజ శేఖర్, పసునూరి శ్రీనివాస్, పడి గేలా శ్రీనివాస్,రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్స య్య, వద్దేపల్లి శ్రీనివాసన్,బర్ల ల క్ష్మణ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పా ల లింబాద్రి, గడ్డం శంకర్ రెడ్డి, బ ద్దం లక్ష్మారెడ్డి, ఎలుముల రాంబా బు, వేముల సునీల్, దయ్యా రా జారాం, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీ నివాస్, బక్కూరి రమేష్, చిప్ప జ నార్దన్, పసునూరి సుదర్శన్, తెడ్డు ఆనంద్, జేడి సుధాకర్, మన్నె గం గాధర్,మగ్గిడి నర్సయ్య, హరిభూ షన్, ఉడుత ప్రశాంత్, మార్క వం శీ, తుల రాజేందర్, చింతకుంట శం కర్,తెడ్డు సురక్ష, సంకోజీ తనూజ, ఒజ్జెల శ్రీలేఖ తదితరులు పాల్గొ న్నారు.

## రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ కాటారం మండల కేంద్రం



**అక్షర వేదం/కాటారం, మే 9:** రామిల్ల కిరణ్ యూత్ BRS పార్టీ అద్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులను బట్టి లారీలను బందు చేస్తారేమో అనుకుంటే బారికెట్లు పెట్టించిన మంత్రి, అయిన లారీలు వేగాన్ని తగ్గడం లేదు గురువారం కాటారం మండల కేంద్రంలో ప్రమాదంలో ప్రాణం కోల్పోయిన తుల్సె రాజలింగంగత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వము లోకి రాగనే ఇసుక లారీల బంధు చేయిస్తా అని నియోజక వర్గ ప్రజలకు హామీ ఇచ్చి తద్వారా నే అధికారం లోకి వచ్చినా శ్రీధర్ బాబు ఇసుక క్వారీల బంద్ చేపిస్తానన్నారు. లారీలను నియంత్రించడానికి అధికారులు విఫలం అయ్యారు. మంత్రి కి ఈ ప్రాంత ప్రజల ప్రాణాల పట్ల ప్రేమ ఉంటే ఈరోజు నుండి ఇసుక లారీలను బంద్ చేపించి ఈ నియోజకవర్గంలో ఎవరు ఇసుక లారీల ద్వారా ప్రమాదాలకు గురికాకుండా చూడాలని చనిపోయిన రాజలింగం కుటుంబానికి 30 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ



**అక్షర వేదం/కాటారం, మే 9:** హైదరాబాదులో గల దుర్గాబాయి దేశ్ముఖ ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరం విప్లమా కోర్సులకు అనాధ బాలికలు నిరాశయులైన బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు 240 సీట్లలో 70 శాతం సీట్లు అనాధ నిరాశ్రయులైన అక్రమ రవాణా బాధిత బాలికలకు చేయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకుండా పదవ తరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు మూడు శాతం సీట్లు దివ్యంగా బాలికలకు కేటాయించారు ఎంపికైన బాలికలకు ఉచిత విద్యతోపాటు వసతి కల్పిస్తారని దరఖాస్తు ఫారం విద్య అర్హత కులం నివాసం తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రాలు మే 20వ తేదీ లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భూపాలపల్లి లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ 94910 51676 నందు నెంబర్ కు ఫోన్ చేయగలరు.

## సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం



**అక్షర వేదం/మహా ముత్తారం, మే 09 :** మహాముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం రోజు సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ బానోత్ నంద ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాముత్తారం మండల గ్రామ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న ఉప తపాల కార్యాలయం ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం మహాముత్తారం ప్రజల కల నెరవేరిన రోజన్నారు. పూర్తిస్థాయిలో ప్రజలకు తపాలా సేవలు అందిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజలందరూ భారత ప్రభుత్వ తపాల శాఖ ద్వారా అందించే బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, రిజిస్టర్ పోస్టు, స్పీడ్ పోస్ట్ తదితర సేవలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. తపాల శాఖ ద్వారా ప్రజల సొమ్ముకు పూర్తి భద్రత ఉంటుందని పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, సబ్ పోస్ట్ మాస్టర్ రమేష్, మండల సీనియర్ బిపిఎం చెరుకు సురేష్ రెడ్డి, శ్రీధర్, సత్యం,శంకర్, పోచయ్య, బోర్లగూడెం ఏబీపీఎం ఫుల్ సింగ్, సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని 17 మంది బిపిఎంలు, నలుగురు ఏబిపిఎంలు, గ్రామస్తులు చకినాల రాజు, వేముల రఘు, లింగమల్ల సడవలి రావు, పుట్టల పోచయ్య, గంధం లచ్చయ్య, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ్ భారత్ మహారాణా ప్రతాప్ వీర్ శిరోమణి సమ్మాన్ అవార్డు 2025 ఎంపికైన అల్లకట్టు సత్య నారాయణ




**అక్షర వేదం/కోరుట్ల మే9:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి రెవి న్యూ డివిజన్ మెట్ పల్లి పట్ట ణానికి చెందిన ప్రభుత్వ ఉపా ధ్యాయులు, జగిత్యాల జిల్లా రాష్ట్రీ య ఉపాధ్యాయ పండిత పరిషత్ టీ.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షు లు,అల్లకట్టు సత్యనారాయణ కి అ ఖండ్ భారత్ మహా రాణా ప్రతాప్ వీర్ సమ్మాన్ అవార్డు 2025 ను వి విధ సేవలకు గాను పొందారు మ హా రాణా ప్రతాప్ 485 జన్మదిన సందర్భంగా భావన సాహిత్య ఫౌం డేషన్ వారు ఈ సన్మాన అవార్డు పొందారు.వీరు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డు,గ్రీన్ యొద్ద అవార్డు, హార్ట్ ఫుల్ నెస్ టీచర్ అవార్డు, జీవిత సాఫ ల్య పురస్కారం,గోల్డెన్ స్టార్ అవా ర్డు, అంతర్జాతీయ హింది గౌరవ్ స మ్మాన్, కబీర్ సమ్మాన్, గురు రత్న సమ్మాన్, అంతర్జాతీయ యోగ గౌ రవ్ సమ్మాన్, అఖిల భారత కావ్య శిరోమణి అవార్డు, సర్దార్ వల్లభా య్ పటేల్ మోమోరియల్ అవార్డు, స్కౌట్ మాస్టర్, కవి రత్న పురస్కా రం మొదలగు వివిధ అవార్డులు పొందారు ఈ సందర్భంగా పలువు రు ఉపాధ్యాయులు, బంధు మిత్రు లు అభినందనలు తెలియజేసారు

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరవలేనిది

- ఎల్లప్పుడూ విలేకరులకు అందుబాటులో ఉంటాను
- ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్





**అక్షర వేదం/కోరుట్ల మే 9:** తెలంగాణ ఉద్యమంలో జర్న లిస్టుల పాత్ర మర వలేనిది అని ఎల్లప్పుడూ విలేకరులకు అందుబా టులో ఉంటాను అని కోరుట్ల ఎమ్మె ల్యే డాక్టర్ సంజయ్ అన్నారు పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నూతనంగా ఎన్నికైన టువంటి టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) ప్రింట్ మీ డియా అధ్యక్షులు బూరం సంజీవ్, జన రల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్,గౌరవ అధ్యక్షులు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ , ఎం.డి సమియో ద్దీన్ , జాయింట్ సెక్రెటరీ పింజరి శి వ,కార్యవర్గ సభ్యులు, మహ మ్మద్ అఫ్రోజ్ ,పోనగాని మహేందర్, ఆ దిల్ పాషా,భాషెట్టి హరీష్,ఎండి సోహె ల్, ఎండి హైమద్, ముత్యాల రమేష్, రఫీ ఉల్లా,సిరికొండ విజ యసాగర్ ,కుర్ర రాజేందర్, యానం రాకేష్,లను కోరుట్ల ఎమ్మెల్యే డా క్టర్ కల్వకుంట్ల.సంజయ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రజలకు ప్రభు త్వానికి, ప్రతిపక్షానికి మధ్య వార ధిగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న మీడియా మిత్రులకు నేనెప్పు డూ అండగా ఉంటా నని అన్నారు,అలాగే60 సంవత్సరాల తె లంగాణ కలను సాకారం చేసింది కేసీఆర్ అ ని దేశంలోనే తెలంగాణను అన్ని రం గాల్లో అగ్రగామిగా నిలిపింది కే సీఆర్ అ ని అన్నారు.14 ఏళ్ల పా టు తెలంగాణ అంతటా తిరిగి ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా తెలుసుకున్న వ్యక్తి.10 ఏళ్ల పాలనలో తె లంగా ణను అన్ని రంగాల్లో దేశంలో అగ్ర గామిగా తీర్చిదిద్దారనీ ఇప్పుడు 18 నెల లుగా ప్రజల తరఫున ప్రతి పక్ష పాత్రను పోషిస్తున్నారు. కేసీఆర్ కి ప్రజల కష్ట సుఖాలు తెలిసి నందువల్లే,ఆడపిల్లల పెళ్లి బాధ్య తను గుర్తించి 'కల్యాణలక్ష్మి' పథ కాన్ని తీసుకొచ్చారు. మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలను కూడా అమలు చేశాము. ఇప్పుడు కాంగ్రె స్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోని కూడా వాళ్లు సక్రమంగా నిర్వహించడం లేదని అన్నారు. అప్పు కొరకు ఏ దైనా బ్యాంకు దగ్గరికి వెళితే నన్ను చెప్పుల దొంగను చూస్తున్నట్టు చూస్తున్నారని స్వయానా సీఎం రేవం త్ రెడ్డి అనడం సిగ్గుచేటు అన్నారు. తెలం గాణ వచ్చినప్పుడు తెలంగాణ నికర ఆ దాయం కేవలం 4000 కోట్లు ఉన్న ఆదా యాన్ని కేసీఆర్ 18 వేల కోట్ల నికర ఆదా యానికి తీసుకువచ్చారు. రేవంత్ రెడ్డి స ర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గ డుస్తున్న ఆదాయాన్ని అలా గే ఉంచి ఇం కా కేవలం 18 వేల కో ట్లు ఆదాయం ఉం ది నేను ఏం చేయాలా అనడం సిగ్గుచేటు అని అన్నారు. ఎల్లవేళలా జర్నలిస్ట ల కు అందుబాటులో ఉంటానని కోరుట్ల ని యోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సం జయ్ అన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల కంటిన్యూషన్ ఆర్డర్

- కృతజ్ఞతలు తెలిపిన సి ఆర్ టి జిల్లా అధ్యక్షులు అజ్మీర జైపాల్ నాయక్

**అక్షర వేదం/మహా ముత్తారం మే 9:** 2025 26 అకాడమిక్ ఇయర్ కంటిన్యూషన్ ఆర్డర్ రావడానికి కృషిచేసిన మన రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర్ మన ఆపద బాంధవులు అపన్న హస్తం అందిస్తున్న అజ్మీర శరత్ సార్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి మరియు గిరిజన ఆదివాసి ముద్దుబిడ్డ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి మన సంఘం కోసం తెరవెనక కృషి చేస్తూ మన సమస్యల పరిష్కారానికి తోడ్పడుతూ నిరంతరం సంఘ అభివృద్ధి కృషి చేస్తున్న మన రాష్ట్ర లీగల్ అడ్వైజర్ నట్ట రామ్మోహన్ కి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా పక్షాన మరియు 2102 సి ఆర్ టి కుటుంబాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోఅజ్మీర జైపాల్ నాయక్ సి ఆర్ టి జిల్లా అధ్యక్షుడు జయశంకర్ భూపాలపల్లిజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగవత్ జితేందర్ నాయక్జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ చందు, జిల్లా సహా కార్యదర్శి ఎం రమేష్ బాబు, వాసం శేఖర్జిల్లా ట్రెజరీ బానోతు వీరన్న,ఉపాధ్యక్షులు మొగిలి మహేష్, బానోతు రజిత, జిల్లా సలహాదారులు హట్కర్ రాజు, నాయక్ మడే నాగేశ్వరరావు, ఆలోత్ రాజు నాయక్, సంపత్ ,కిషన్, కత్తెర మల్లయ్యజిల్లా కమిటీ సభ్యులు: స్వాతి, జ్యోతి, అజంత ఈ రాజేందర్ ఏ రాజ్ కుమార్ రమాదేవి పాపా నాయక్ శ్రీనివాసరావు గణపతి వెంకట్ రామ్ పాల్గొన్నారు.

## కొండ స్వామిజాతర ఉత్సవాలలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు



**అక్షర వేదం/కోరుట్ల మే 9:** మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ని పురాతనకొండ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హిస్తున్నారు ఏడు రోజులపాటు ని ర్వహించనున్న ఈ జాతర రెండవ రోజు అయిన శుక్రవారం రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జు వ్వడి కృష్ణారావు మరో కాంగ్రెస్ నా యకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో కలిసి స్వామి అమ్మవార్లకు ప్ర త్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రె డ్డి ,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, న్యాయవా ది సురభి అశోక్ ,ఇల్లేందుల రాజు, స్థానినాయకులు పిడుగు తిరుపతి రెడ్డి,బుర్ర మహేందర్ తదితరులు ఉన్నారు

## మజ్జిగ పంపిణి చేసిన కూన గోవర్ధన్



**అక్షర వేదం/కోరుట్ల మే 9:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులకు, హమాలీ కూలీలకు మజ్జిగ పంపిణి చేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. వారితో పాటు కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర జా యింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్య క్షులు ఖుతుబ్ పాషా,ఇబ్ర హీంపట్నం మండల యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు న ల్లూరి సాగర్, నియోజకవర్గ యూత్ కాం గ్రెస్ సెక్ర టరీ అమ్ముల పవన్,కోట దుర్గ రాజ్,కల్లెడ గంగాధర్,మామిడి రాజ శేఖ ర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,మొగిలి రాజేం దర్, బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్, మ జ్జు,కోరే రాజు,సమీర్ సర్కార్ తది తరులు ఉన్నారు.

## సామాజిక సేవ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**అక్షర వేదం/మహా ముత్తారం, మే 9 :** మహాముత్తారం మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన జాడి సడవలి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ తో అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని యామనపల్లి సామాజిక సేవ యూత్ సభ్యులు పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. అతనికి మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. నేతకాని పల్లెకు చెందిన జాడి సడవలి అనే రైతు దాదాపు నాలుగు ఎకరాల వ్యవసాయం చేస్తుంటాడు. అతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు కలరు. వారిది రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి నిరుపేద కుటుంబం, వారి కుటుంబం బాధలో ఉందని స్థానిక యువకులు తాటిపెల్లి రాజబాబు, గుంపుల వెంకటేష్ సామాజిక యూత్ సభ్యులకు సమాచారం అందించారు. యూత్ సభ్యులు వెంటనే వారి ఇంటికి వెళ్లి మానవత్వంతో సామాజిక సేవ యూత్ సభ్యులు ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణస్వామి, రఘు, తరుణ్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న జిల్లెల ఆదిత్య రెడ్డి

**అక్షర వేదం/వనపర్తి:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలోపాల్గొన్న ఏఐపీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఎడెల్లి విఘ్నేష్ పాల్గొన్నారు.



# మంథని జెఎన్ టియూ ఇంజనీరింగ్ కళాశాలకు మహర్దశ



అక్షర వేదం/మంథని: మే 9: ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో టీసీఎస్ ఐయాన్ మంథని జెఎన్ టియు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద ఎంపిక చేసింది. టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్ కు అనుబంధ సంస్థ అయిన టీసీఎస్ అయాన్ ప్రారంభమైన తర్వాత దేశంలోని ఒక కళాశాల విద్యార్థుల శిక్షణ కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే తొలిసారి. టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి రామస్వామితో మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయమై పలు దఫాలు చర్చించి మంథని కాలేజీని ఎంపిక చేసేందుకు ఒప్పించారు. మంథని జెఎన్ టియులోని అన్ని విభాగాల విద్యార్థులకు టీసీఎస్ అయాన్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కళాశాల నుంచి మొదట వంద మందిని ఎంపిక చేసి వారికి 20 వారాల పాటు స్వల్ప కాలిక కోర్సులు నిర్వహిస్తుంది. ఇందులో సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు ఆయా సబ్జెక్టులకు సంబంధించి నైపుణ్య శిక్షణలు అందిస్తారు. ముంబాయి నుంచి వచ్చే ఫ్యాకల్టీ నిపుణులు ప్రత్యక్షంగా ఆన్లైన్ మోడ్ లో శిక్షణ అందిస్తారు. ఈ కోర్సులన్నీ టీసీఎస్ ఐయాన్ పూర్తి ఉచితంగా అందిస్తుంది. సంస్థతో ఎంప్యానెల్ అయిన 3,000 కు పైగా కంపెనీలు శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతిభావంతులను ఉద్యోగ ఖాళీల్లో భర్తీ చేసుకుంటాయి..

# నమ్మకంతో కూడిన వ్యాపారం చేయండి: ఎమ్మెల్యే



అక్షర వేదం /మహబూబ్ నగర్: నమ్మకంతో కూడిన వ్యాపారం చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. హన్వాడ మండలానికి చెందిన పల్లెమోని రమేష్, మహబూబ్ నగర్ పట్టణం లోని న్యూటౌన్ లో నూతనంగా స్థాపించిన సంజీవిని శ్రేష్ఠ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్' ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో ప్రజా సేవకు ఎక్కువ అవకాశం ఉండేది కేవలం మెడికల్ వ్యాపారం చేసే వారికే అని , ఈ వ్యాపారం చేసేవారికి లాభాలతో పాటు వారికి తృప్తి ఉంటుందని ఆయన చెప్పారు. రోగులకు నాణ్యతతో కూడిన మందులను ఇవ్వాలని, మంచి లాభాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, రఘు దాసరి తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం..

● ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం..




అక్షర వేదం, గోదావరిఖని: మే09: అంతర్జాతీయ నర్సింగ్ ఆఫీసర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, నర్సింగ్ సూపరిండెంట్స్ మగ్దలీన, సౌందర్య హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, మహేష్, రాజేష్, సాయికిరణ్, నర్సింగ్ ఆఫీసర్స్ చక్రవర్తి, మహేష్, ప్రశాంత్ తదితరులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. వెలకట్టలేని సేవలను నర్సింగ్ అధికారులు, సిబ్బంది పేషెంట్లకు చేస్తారని బాధితులను కాపాడటంలో వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలు పావని, ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీత రాణి తో పాటు సభ్యులు సుమలత, సరిత, ప్రశాంతి, స్వరూప, సురేఖ, లక్ష్మీ ప్రసన్న, జోష్ణ దేవి, అనూష సిబ్బంది పాల్గొన్నారు.

# జై జవాన్, జై కిసాన్ జైహింద్. దేశాన్ని కాపాడుతున్న సైనికులకు, రైతులకు తోడ్పాటు అందిద్దాం

● వనపర్తి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక



అక్షర వేదం/వనపర్తి :అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, మన దేశం పైకి దండెత్తిన పాకిస్తాన్ ముష్కరుల దాడులను విజయవంతంగా తిప్పి కొడుతున్న భారత జవానులకు సలాం కొడుతూ, వారు చేస్తున్న విరోచిత పోరాటానికి మద్దతునిస్తూ , వారికి మద్దతు పలకాలని పిలుపునిస్తున్నామని, మనము నేరుగా యుద్ధం చేయలేకపోయినా, మన సైనికులకు వారి అవసరాల నిమిత్తం ఎన్. డి .ఎఫ్ ఫండ్ ద్వారా ఎవరికి తోచిన విధంగా వారు బ్యాంకు డి. డీ ద్వారా సహాయం చేసి మన దేశభక్తిని నిరూపించుకుందామని, ఇది మన కు లభించిన సువర్ణ అవకాశమని ఎన్నో సహాయాలు, దానాలు చేసే దానకర్ణులు ఈ సహాయనిధికి పంపితే దేశానికి మేలు జరుగుతుందని, మొదట ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తమ జీతం ద్వారా పంపాలని, వ్యాపారస్తులు మిగతా వారు కూడా తమకు తోచిన విధంగా పిఎం వెబ్సైట్ లోని నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు అకౌంట్ నెంబర్ 110 84 23 97 99 ఎస్ బి ఐ ఢిల్లీ బ్రాంచ్ కు పంపవచ్చు అని, ఇది నెట్(గూగుల్) ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి ముందుకు వచ్చిన వారు సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కృష్ణయ్య, కురుమూర్తి, రవి, శివకుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులతోనే ఉత్తమ గుర్తింపు



అక్షర వేదం/వనపర్తి :10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి అభినందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉన్నతమైన చదువులతోనే విద్యార్థులకు ఉత్తమ గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుశుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు సంబంధించి పదవ తరగతి పరీక్షలలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన శాలువాలతో సన్మానించారు. పెబ్బేరు మండలంలోని ఎం జె పి ఉన్నత పాఠశాలకు చెందిన అనూషను పెబ్బేర్ మోడల్ స్కూల్ చెందిన ఝాన్సీ రాణినికంచిరావుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన రామచందర్ రంగాపురం ఉన్నత పాఠశాలకు చెందిన రజియా బేగం సూగురు ఉన్నత పాఠశాలకు చెందిన శ్రావణిని పెబ్బేరు కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయానికి చెందిన ఐశ్వర్య పెబ్బేరు ఉన్నత పాఠశాలకు చెందిన నవ్యనుఅయ్యవారిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన హసీమ బేగం ను యాపర్ల ఉన్నత పాఠశాలకు చెందిన శివానిని,లిబి పెబ్బేరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్వప్నగుమ్మడం ఉన్నత పాఠశాలకు చెందిన నరేష్ వైశాఖ పురం ఉన్నత పాఠశాలకు చెందిన మేనకను, ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఉన్నతమైన భవిష్యత్తు మార్గాలను ఎంచుకోని పట్టుదలతో సాధించాలని ఆయన సూచించారుకార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దంత వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



అక్షర వేదం/వనపర్తి : గోపాల్పేట మండల కేంద్రంలో దంత వైద్యులు జోషిరావు, స్వర్ణ దీపిక లు నూతనంగా ఏర్పాటు చేసిన దంత వైద్యశాలను శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే ఇలాంటి వైద్యశాల వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారుఉన్నత చదువులు చదివి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్య దంపతులను ఇద్దరిని ఎమ్మెల్యే అభినందించారు కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి , గోపాల్పేట మండల కేంద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్న , కొంకి వెంకటేష్ , పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి , పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి , గంధం ఆంజనేయులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్, దుస్తులు కనీస మౌలిక వసతులు కల్పించండి

● దయానంద్ ముదిరాజ్



అక్షర వేదం/వనపర్తి: వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముది రాజ్ డాక్టర్ బాలక్రిష్టయ్య క్రీడా ప్రాంగణం లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడాకారులతో మాట్లాడుతూ విద్యతో పాటు స్పోర్ట్స్ మరియు క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. క్రీడా కారులకు ప్రభుత్వం అధికారులు కల్పిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కనీసం త్రాగడాని నీళ్ళు కూడా వేసవి శిక్షణ శిబిరం లో ఇవ్వట్లేదని క్రీడాకారులు ఇంటి నుంచి తెచ్చుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కిట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఒక్క వనపర్తి పట్టణం లో గ్రామాలలో స్పోర్ట్స్ క్యాంప్స్ ఏర్పాటు చేశారనీ వేసవి సెలవుల్లో కావటం తో విద్యార్థులు క్రీడా శిక్షణ శిబిరాలను ఎంచుకోవడం శుభ పరిణామం అదే స్థాయిలో ప్రభుత్వం, అధికారులు సరైన సదుపాయాలు కల్పిస్తూ జాగ్రత్తలు పాటించాలి. వనపర్తి లో హాకీ ఆస్ట్రో టర్ఫ్ మైదానానికి స్థలం ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారని ఎప్పటి వరకు పూర్తి చేస్తారని స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో జిల్లా జట్లు మంచి ఫలితాలు సాధించినప్పటికీ క్రీడాకారులకు ఇవ్వాల్సిన నగదు పారితోషికం ఎందుకు ఇంత వరకు ఇవ్వట్లేదనీ ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలి. క్రీడా ప్రాంగణం శుభ్రత వసతులు పై అధికారులు పర్యవేక్షణ తో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని కోరారు. వనపర్తి ఇండోర్ స్టేడియం లో గతంలో వివిధ రకాల స్పోర్ట్స్ కిట్స్ ఉన్న వాటిని వాడటం లేదని వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు తెలుపుతున్నారు. జిల్లా యువజన క్రీడల అధికారితో చరవాణి ద్వారా అడిగి తెలుసుకున్నారు అధికారులు ఆదేశిస్తే స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తామని తెలిపారు.

# పేద ప్రజలకు సీఎం సహాయ నిధి గొప్ప వరం

● సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో నందు గద్వాల టౌన్ గంజిపేట్ సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను .గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి బి అశ్విని /వాసుదేవ / గంజిపేట్ కు ( చికిత్స ) నిమిత్తం 48,000 రూపాయలు చెక్కును. బోరవెల్లి మాసూమ్ బీ / ఇక్బాల్ /గంజిపేట్ ( చికిత్స ) నిమిత్తం 20,000 రూపాయలు చెక్కును. షేక్ హామీద్ బేగం / మొహమ్మద్ గౌస్ / గంజిపేట్ కు ( చికిత్స ) నిమిత్తం 19,000 రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, రిజ్వాన్, రామాంజనేయులు నాగేంద్ర యాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తు చేసుకోండి



అక్షర వేదం/గద్వాల్ మే 8: లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు మీసేవ కేంద్రాల్లో ఈనెల 17 వరకు దరఖాస్తు చేసుకోవాలని గద్వాల కలెక్టర్ సంతోష్ గురువారం పేర్కొన్నారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ గణితశాస్త్రం ఒక అంశంగా ఉండి కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటీఐ నుంచి డిప్లొమా సివిల్, బిటెక్ సివిల్ ఇతర తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. వివరాలకు 9849081489 నంబర్ను సంప్రదించాలన్నారు.

# ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావాలని పూజలు



అక్షర వేదం/మల్దకల్ మే8: మల్దకల్ మండల కేంద్రంలో ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మయుద్ధంలో భారత సేన విజయవంతం కావాలని ఆలయ ఛైర్మన్ ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి స్వామిని వేడుకున్నారు. విపత్కర సమయంలో భారత సైన్యానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

# లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి



అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి: గద్వాల వచ్చేనెల 14 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాదగిన వీలైననీ ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత పేర్కొన్నారు. శుక్రవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. ఠాణాలు కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయపరచి క్రిమినల్ కేసుల రాజి విషయమై వారిలో అవగాహన కలిగించాలన్నారు. రాజీమార్గమే రాజమార్గమని రక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు సమయం వృధా కాకుండా రాజీద్ ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.వి.హెచ్ పూజిత, ఏ.పి.పి సంజన, డీఎస్పీ మొగులయ్య, సి.ఐ లు, స్టేషన్ ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో పడిన మృతిరాలు

అక్షర వేదం/రాయికల్ మే 09: పట్టణానికి చెందిన మామిడి రాజు భాయి(85) గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని, ఈనెల 5వ తేదీన కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇంటిలో నుండి వెళ్లి తిరిగి రాకపోగా మృతురాలి మనవడు మామిడి సంజీవ్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మృతురాలి బంధువులు ఆమె గురించి వెతుకుతుండగా పట్టణ శివారులోని ఓ వ్యవసాయ బావిలో పడి చనిపోయి ఉండటంతో బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సి.హెచ్ సుధీర్ రావు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపి దర్యాప్తు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



## వృత్తినే తన ఇంటిపేరుగా మార్చుకున్న హోంగార్డ్

- ఘనంగా సన్మానించిన బీసీ సంఘం



**అక్షర వేదం/రాయికల్ మే09:** రాయికల్ మండల పోలీస్ స్టేషన్ లో గత 34 సంవత్సరాలుగా నిర్వీరమంగా విధులు నిర్వర్తించి వృత్తి నే తన ఇంటి పేరుగా మార్చుకున్న హెూంగార్డు రామచంద్రం ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా ఇటిక్యాల గ్రామంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ హెూంగార్డు రామచంద్రం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు జీతం లేనందున తన కుటుంబ బరువు బాధ్యతలు ఎక్కువ అవుతున్నందుకు, ప్రతి నెల పింఛన్ ఇవ్వాల్సిందిగా మా బీసీ సంఘాల తరఫున ముఖ్యమంత్రి ని కోరుకుంటున్నామనీ అన్నారు. బీసీ సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్, కన్వీనర్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కార్యవర్గ సభ్యులు, బీసీ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## జీడీకే ఓసిపిని తనిఖీ చేసిన సింగరేణి డైరెక్టర్



**అక్షరవేదం, గోదావరిఖని: మే09:** రామగుండం1 జీడీకే ఓసిపి 5 ని శుక్రవారం సింగరేణి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ ఎల్ వి సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖి చేశారు. క్వారీ కి వెళ్లి, కోల్, ఓవర్ బర్డన్ పని స్థలాలు, తనిఖీ, చేసి రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను సమీక్షించి తగు సూచనలు చేసారు. ఈ తనిఖీలో అర్జీ1 జిఎం లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, ఎస్ఓఎం అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పోనుగోటి శ్రీనివాస్, సర్వేయర్ దిటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న సబ్ ఇంజనీర్ హరిప్రసాద్

**అక్షర వేదం/కోరుట్ల మే 9:** కోరుట్ల పట్టణంలోని రేని ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజుభాయ్ వెల్లుల్ల గ్రామం అను మహిళకు అత్య వస రంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అ ని డాక్టర్ చెప్పడంతో అరుదుగా దొ రికే రక్తం కాబట్టి పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సు ర్గి శ్రీనివాస్,రక్తదాతల అనుసం ధాన కర్త ఉదయ్ కుమార్ ని సం ప్రదించగా మనేగూడెం లోని కరెం టు డిపార్ట్మెంట్ లో సబ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎక్కల్ దేవి హరిప్రసాద్ కి ఫోన్ చేసి సమా చారం తెలుపగ హరిప్రసాద్ వెంట నే స్పందించి మెట్ పల్లి పట్టణంలో ని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వ డం జరిగింది. అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరం అని హరి ప్రసాద్ కి సమాచారం తెలుపగ త ను కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం అని ఫోన్ చెయ్యగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. స్వాంత ఇంటి వాళ్ళకే ఏ మి చెయ్యని ఈరోజుల్లో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తం అవసరం అ ని ఫోన్ చెయ్యగానే వెంటనే స్పం దించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేసిన హ రిప్రసాద్ ని బ్లడ్ బ్యాంక్ డా?? రాజ నీకర్ రెడ్డి ,ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిట బుల్ ట్రస్ట్ – సుర్గి శ్రీనివాస్, రక్త దాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్,కరెంట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు,పేషెంట్ బంధువులు స్నేహి తులు అభినందించారు.




# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● త్వరలో అక్రెడిటేషన్లు, లిప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు ● టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ**





**అక్షర వేదం/హైదరాబాద్:మే9:** జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం, ధ్యానం కొనుగోలు కేంద్రాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం..

**● ఇందిరమ్మ ఇండ్ల పనుల లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశం..!!**

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల ఇందిరమ్మ ఇండ్ల పనుల లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శుక్రవారం అధికారులను ఆదేశించారు. ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం, ధ్యానం కొనుగోలు కేంద్రాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, మంజూరైన ఇండ్ల నిర్మాణ పనుల్లో గ్రౌండింగ్, బేస్మెంట్ , మార్క్ అవుట్, రీ వెరిఫికేషన్ తదితర అంశాలను అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్దిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి,అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని,పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిరుపేద అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. అర్హుల ఎంపిక సమయంలో ఆధార్,ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలతో పాటు అన్ని అర్హత ప్రమణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. దరఖాస్తులను డౌన్లోడ్ చేసి, కార్పొరేషన్, బ్యాంకుల వారీగా వర్గీకరించి సంబంధిత బ్యాంకులకు పంపించాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. బ్యాంక్ అధికారులు వాటిని పరిశీలించి అర్హత నివేదిక సమర్పించాలన్నారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపిఎంఎస్ లో వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన రైతుల ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించలని సూచించారు. గన్నీ బ్యాగులు కొరత ఉండకుండా చూడాలని అధికారులను సూచించారు. గాలి దుమ్ము,అకాల వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని



పౌరసరఫరాల అధికారులు కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్డీయం శ్రీనివాస రావు, పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల డి.యం విమల, హౌసింగ్ పీ.డి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసి పవర్ ప్లాంట్‌లో మాక్ డ్రిల్

**● విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటాం: పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

**అక్షర వేదం/రామగుండం:** అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టిపిసి లోని ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో భద్రత సిబ్బంది తో శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే భద్రత సిబ్బంది ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తంలో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని అన్నారు. అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగిన, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై రక్షణ దళాలు అప్రమత్తం అయి విపత్కర పరిస్థితుల్లో రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలకు, అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా స్పందించవల్సిన తీరు పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, అరవింద్ కుమార్ సీనియర్ కమాండెంట్, ఎస్ ఆంజనేయ రాజు డిప్యూటీ కమాండెంట్, ఓ వి కె శాస్త్రి– డిప్యూటీ కమాండెంట్, జై కన్వర్– అసిస్టెంట్ కమాండెంట్ ఆకేశ్వర్ సింగ్– అసిస్టెంట్ కమాండెంట్ సిఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో, భద్రతా విభాగం పాల్గొన్నారు.




# రామ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**అక్షరవేదం/వనపర్తి :** పెబ్బేరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ ఆగ్రో ఇండస్ట్రీస్ ను శుక్రవారం వనపర్తి తూడి మేఘారెడ్డి, జోగులాంబ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ ఇండస్ట్రీస్ లో వ్యవసాయ ఉపకారణమైన వరి కోత యంత్రాలు, రోటవేటర్, కల్టివేటర్, డ్రోన్ పిచికారి యంత్రాలు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాల్ లాంటి అనేక రకాల ఉపకరణాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. నంద్యాలకు చెందిన కొండారెడ్డి, గద్వాలకు చెందిన దేవేందర్ రెడ్డి, మహబూబ్నగర్ కు చెందిన మహేశ్వర్ రెడ్డి, విజయ భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి లు కలిసి సంయుక్తంగా ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఇండస్ట్రీస్ అన్నదాతలకు కావలసిన అన్ని రకాల యంత్రాలను పనిముట్లను అందుబాటులో ఉంటాయని నియోజకవర్గ పరిధిలోని అన్నదాతలు ఈ ఇండస్ట్రీషను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యేలు సూచించారు కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట్రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఖనిజాల అన్వేషణలో సింగరేణి కీలకంగా రాణించాలి

- విస్తృత అవకాశాలు ఉన్న ఖనిజ అన్వేషణకు సంసిద్ధంగా ఉండండి
- సాంప్రదాయేతర ఇంధన వనరులోనూ సింగరేణి సత్తా చాటాలి
- సింగరేణి భవిష్యత్తు విస్తరణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష



**అక్షరవేదం, గోదావరిఖని: మే 09:** బొగ్గు రంగంలో అగ్రస్థానంలో ఉన్న సింగరేణి రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలో ప్రవేశించి తన సత్తాను చాటాలని, 136 సంవత్సరాల మైనింగ్ అనుభవాన్ని ఉపయోగించుకొని సంస్థ భవిష్యత్తుకు సుస్థిర ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి భవిష్యత్తు విస్తరణ ప్రాజెక్టులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. గ్రాఫేట్, లిథియం, కాపర్ తదితర ఖనిజాలకు రానున్న రోజుల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో వాటి అన్వేషణకై ఉన్న అవకాశాలన్నింటినీ అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని నిర్దేశించారు. ఇందుకోసం ఇప్పటికే కన్సల్టెంట్ ఏజెన్సీలను నియమించుకొని ముందుకు వెళుతుండటంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయంలో అనుభవజ్ఞులైన అధికారుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్నందున సింగరేణి ప్రాంతాల్లోనూ, దేశంలోని ఇతర ప్రాంతాలలో అందుబాటులో ఉన్న అవకాశాల అన్వేషణకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. అలాగే రాజస్థాన్ తో చేసుకున్న అవగాహన ఒప్పందం మేరకు విద్యుత్, సోలార్ ప్లాంట్ ఏర్పాట్లపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభాని తదితరులు పాల్గొన్నారు

# పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్న యువతీ...

**అక్షర వేదం/ఇల్లందకుంట:** మండలం శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన మేకల కవిత తండ్రి సారయ్య ఉన్నత చదువులు చదివి ఉద్యోగం వచ్చినాక నే పెళ్లి చేసుకుంటాన ని చెప్పగా తల్లిదండ్రులు పెళ్లి సంబంధం చూస్తుండగా పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక మనస్థాపంతో రోజున పురుగుల మందు తాగింది ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ తీసుకురాగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పగా వరంగల్ ఎంజీఎం కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తండ్రి మేకల సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో చేసినట్లు ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.తరలించారు.

# విద్యార్థులకు షీటీం అవగాహన సదస్సు..



**అక్షర వేదం/పెద్దపల్లి:** రామగుండం సి పి ఆదేశాల మేరకు పెద్దపెల్లి శాంతి నగర్ లోని బ్రయిటేన్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ..మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై,యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, మౌనిక,బ్రయిటేన్ ఇన్స్టిట్యూట్ హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఒక నెల జీతం ప్రకటించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్

**అక్షర వేదం/కరీంనగర్:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం నిజంగా ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. దేశ రక్షణ కోసం మన జవాన్లు నిరంతరం శ్రమిస్తున్నారు, వారి సేవలకు మనం ఎంతో కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి బాటలోనే నడుచుకుంటూ, నేను కూడా నా నెల జీతాన్ని దేశ రక్షణలో ఉన్న జవాన్ల కోసం అంకితం చేస్తున్నాను. ఇది నా కర్తవ్యంగా భావిస్తున్నాను. మనం అందరం ఒక్కటై దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.



# యజమానులు మీ పశువులను మీ ఇంటి వద్ద సంరక్షించుకోవాలి..

- మునిసిపల్ కమిషనర్ గాదె రాజు



**అక్షర వేదం/క్యాతనపల్లి :మే 9:** రామకృష్ణాపూర్ క్యాతనపల్లి పట్టణ ప్రజలకు, పశువుల యజమానులు మీ పశువులను (ఆవు, గేద) పట్టణములో యేధేచ్ఛగా వదిలివేయుట వలన, పశు వులు విచ్చలవిడిగా, పురవిధులలో రోడ్లలో సంచరించడం వలన, పాదా చారులకు, వాహనదారులకు, ప్రమాదము జరిగి గాయాలపాలు అవడం, జరుగుతుందని, ప్రజల తెలియజేశారు.ఈ కార్యాలయము నుండి పలుమార్లు పత్రిక ప్రకటన రూపములో తెలిపాము. పశు వుల(ఆవు, గేద) యజమానులు మీ పశు వులను ఈ పత్రికా ప్రకటన వెలువడిన, 48 గం,ల, లోపు మీ మీ పశువులను మీఇంటి ఆవరణలో ఉంచుకోవాలని, లేనిచో గడువు పూర్తయిన వెంటనే ప్రజాజీవనమునకు ఇబ్బంది కలుగజేస్తున్న పశు వులను మున్సిపాలిటి, క్యాతనపల్లి ,పోలీస్ శాఖ, రామకృష్ణాపూర్, ఆధ్వర్యములో గోశాలలకు తరలించబడును. తదుపరి మున్సిపాలిటీ నుండి తీసుకొను చర్యలకు మీరే పూర్తి బాధ్యులు అని మునిసిపల్ కమిషనర్ గాదె రాజు, పట్టణ ఎస్ ఐ, జి. రాజ శేఖర్,ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇటుక బట్టీ యజమానుల మధ్య ఘర్షణ, దాడి.....?





**అక్షర వేదం/పెద్దపల్లి:** చెరువు మట్టి తరలింపుకు అనుమతి తెచ్చుకున్న ఇద్దరి ఇటుక బట్టీ యజమానుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది.అయితే జిల్లాలో వాణిజ్య అవసరాలకు చెరువు మట్టి తరలింపు విధివిధానాల పైజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఏప్రిల్ 10న సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ లో చెరువు మట్టి కోసం అనుమతులు తెచ్చుకున్న ఇటుకబట్టి యజమానులు చెరువు నుంచి మట్టి తీసుకునే క్రమంలో ఓ ఇటుక బట్టీ యజమాని మరో ఇటుక బట్టీ యజమాని పై దాడి చేసిన ఘటన జరిగినట్టు స్థానికులు తెలిపారు. ఈ ఘర్షణపై బాధిత వర్గానికి చెందిన ఇటుక బట్టీ యజమాని కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లినట్టు సమాచారం. కలెక్టర్ ను కలిసి బాధిత ఇటుక బట్టీ యజమాని ఏదైనా రిప్రజేంటేషన్ ఇచ్చారా...? కలెక్టర్ ఏవిధంగా స్పందించారు...? పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మంచినీటి బావి పనులకు భూమిపూజ...



**అక్షర వేదం/తిమ్మాపూర్,మే09:** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో నూతనంగా చేపడుతున్న మంచి నీటి బావి నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణికుంటలోని ఎల్లమ్మ గుడి ప్రాంతంలో చేపడుతున్న మంచినీటి బావి తవ్వకం వల్ల ప్రజల మంచినీటి అవసరాలు తీరుతాయన్నారు. ప్రజలకు ఉపయోగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, రెడ్డిగాని రాజు, రాములు యాదవ్, ఎలుక రాజు,కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొండల్ రావు బోయిని దివాకర్, బొంగోని రాజు, కృష్ణబాబు, హసన్, పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలుపుదల

**అక్షర వేదం/మంథని: మే 9:** మంథని ఆపరేషన్ విభాగంలోని 132/33kV మంథని ఎస్ ఎస్ అత్యవసర మరమ్మత్తుల దృష్ట్యా శనివారం రోజున ఉదయం 6:00 గం"ల నుండి 09:00 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదు. 33/11kv బిట్టుపల్లి సబ్ స్టేషన్,గోపాల్ పూర్,ఎగ్లాస్ పూర్ ,వెంకట పూర్,మంథని గుంజపడుగు,నాగారం సబ్ స్టేషన్లకు కరెంట్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఐ కనకయ్య డివిజన్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు..

# త్రివిధ దళాలకు మద్దతు

- ఒక నెల వేతనం విరాళం ఎంపీ చామల



**అక్షర వేదం /హైదరాబాద్ మే 09:** భారత ప్రజల రక్షణ కొరకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడుతూ దాయాది దేశం చేస్తున్న దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఉగ్ర స్థావరాలపై విరుచుక పడుతున్న భారత త్రివిధ దళాలకు మద్దతు తెలుపుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన ఒక నెల జీతాన్ని నేషనల్ డిఫెన్స్ పండుకు విరాళంగా ఇవ్వనున్నారు.నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఒక నెల వేతనాన్ని విరాళంగా కాంగ్రెస్ నాయకులు ఇవ్వాలని సూచించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించిన ఎంపీ చామల తక్షణమే తన విరాళాన్ని ప్రకటించి అలాగే తోటి లోక్ సభ మరియు రాజ్యసభ ఎంపీలను కూడా తమ విరాళాలను అందించాలని కోరారు.

# భారత సైన్యానికి మంథని ప్రజానీకం మద్దతు



**అక్షర వేదం/మంథని మే9:** శుక్రవారం రోజున భారత సైన్యానికి మద్దతుగా మంథని పట్టణ ప్రజలు అన్ని వాణిజ్య,వ్యాపార సంస్థలు సైన్యానికి మద్దతు తెలుపుతూ గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీగా బయలుదేరి సైన్యానికి మద్దతుగా నినాదాలు చేస్తూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,యువ సేవకులు శీను బాబు, న్యాయవాదులు అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి సీతక్క

**అక్షర వేదం/ములుగు జిల్లా, మే 0 9:** గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు గుండె బోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ పెండెం శ్రీకాంత్ పులుగుజ్జు వెంకన్న మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

**• శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు**



తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.




# సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

**• థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు**

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ – మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

# మావారికి నేను హీరోయిన్ అని తెలీదు

**• అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్**



కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రఫోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్య పోయాడు' అంటూ చెప్పుకోచ్చింది అమలాపాల్.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే – టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్ట్స్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.



# సరదా..సరదాగా సాగిన ట్రియాంగిల్ లవ్ యూవీ..సింగిల్



శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. . ఇప్పటికే విడుదలైన టీజర్ -ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది. అసలు హరిణి ఎవరు? విజయ్ ఛీ కొట్టినా అతని వెనకాలే ఎందుకు తిరిగింది? చివరకు విజయ్ ప్రేమను పూర్వ అంగీకరించిందా? లేదా హరిణి ప్రేమలో విజయ్ పడిపోయాడా? లేదంటే మళ్లీ విజయ్ సింగిల్‌గానే మిలిగిపోయాడా? అన్నదే కథ. హీరో ఒక హీరోయిన్‌ని ప్రేమించడం, మరో హీరోయిన్ అతన్ని ప్రేమించడం.. చివరకు ఈ విషయం ముగ్గురికి తెలిసి.. ఒకరు త్యాగం చేసి మరొకరు హీరోని పెళ్లి చేసుకోవడం.. ట్రయాంగిల్ లవ్‌స్టోరీలు అన్ని ఇలానే ఉంటాయి. దర్శకుడు కార్తీక్ రాజు రాసుకున్న స్టోరీ కూడా ఇలానే ఉంటుంది కానీ క్లైమాక్స్‌లో ఆయన ఇచ్చిన ట్విస్ట్ కొత్తగా ఉంటుంది. ముగింపు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు. కథ పరంగా చూస్తే ఇదొక్కటే కొత్త పాయింట్. మిగతాదంతా రొటీన్, రెగ్యులర్ స్టోరీ. కానీ దర్శకుడు దానికి ఇచ్చిన ట్రీ-ట్‌మెంట్ , రాసుకున్న స్క్రీన్‌ప్లే సినిమాను కాపాడాయి. తెలిసిన కథే అయినా తెరపై శ్రీవిష్ణు వేసే పంచ్ డైలాగులకు, వెన్నెల కిశోర్ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందిస్తాయి. ఎలాంటి సాగదీతలు లేకుండా సినిమా ప్రారంభంలోనే -ట్రైయాంగిల్ ప్రేమకథను మొదలు పెట్టాడు దర్శకుడు. పూర్వని పడేసేందుకు విజయ్ చేసే పనులన్నీ రొటీన్‌గానే ఉన్నా.. శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, వన్‌లైన్ పంచ్‌లు బాగా పెలడంతో బోర్ కొట్టదు. సెకండాఫ్‌లో కొన్ని సీన్లు సాగదీతగా అనిపిస్తాయి. అయితే మూర్తి(రాజేంద్ర ప్రసాద్) పాత్ర ఎంట్రీ తర్వాత కథనం కొంతమేర ఎమోషనల్‌గా సాగుతుంది. ఇక చివరి 20 నిమిషాలు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు దర్శకుడు. ఓ యంగ్ హీరో తో పాటు- ఇద్దరు హీరోయిన్లు గెస్ట్ అప్పీయరెన్స్ ముగింపు మరింత కొత్తగా అనిపిస్తుంది. ముందుగా చెప్పి నట్లు- చెప్పుకోవడానికి పెద్ద కథ లేకపోయినా.. సిని మా చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉంటాం. ఎలాం టి అంచనాలు లేకుండా.. కొత్తదనం ఆశించకుండా సినిమాకు వెళితే మాత్రం కచ్చితంగా నచ్చుతుంది.